క్లుప్తంగా

శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు



దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులోని హిందు శ్మశాన వాటిక అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. నగర పంచాయతీ మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా పూజలు చేసి పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో శ్మశానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మాజీ చైర్మన్ పున్నారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి ముశ్యం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నాగుబండి గురువులు, పార్టీ మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ షేక్ సైదా, ఉప్పల రామాంజనేయులు, ముశ్యం శ్రీనివాసరావు, కొతవరపు ఏడుకొండలు, ఎర్రబ్బాయి పాల్గొన్నారు.

నేడు చర్లగుడిపాడులో జగనన్న సురక్ష

గురజాల: మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబులు తెలిపారు. జగనన్న సురక్ష ద్వారా అర్హత ఉండి పథకాలు అందని వారికి అందే విధంగా ఈ కార్యక్రమం లబ్ధిదారులకు ఉపయోగపడుతుందన్నారు.

నేడు జెట్టిపాలెంలో...

రెంటచింతల: రాష్ట్రంలో అర్హులైనవారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జెట్టిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కె.పుల్లారావు, ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రావు, డిప్యూటీ తహసీల్దార్ జె.రాజారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.నరేంద్రరెడ్డి, ఆర్‌డీ కాంతరావులతో కూడిన బృందం ఈ సమావేశంలో పాల్గొని సంక్షేమ పథకాలు అందని అర్హులైనవారికి పథకాలను అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించి వారికి ధ్రువీకరణ పత్రాలను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేడు ముటుకూరు సర్పంచ్‌గా నాసరయ్య ప్రమాణస్వీకారం

దుర్గి: ముటుకూరు సర్పంచ్‌గా గొంది నాసరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసిన తోటకూర నాగేశ్వరరావు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లటంతో నాసరయ్య బుధవారం స్థానిక రామాలయం సెంటర్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.

7న వాహనాల వేలం

విజయపురిసౌత్: స్థానిక నాగార్జునసాగర్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ, కన్ఫిస్కేషన్ అథారిటీ వారి ఉత్తర్వుల మేరకు గురజాల ఎస్‌డీపీఓ ఆధ్వర్యంలో వివిధ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన రెండు మోటారు సైకిళ్లు, రెండు ఆటోలను ఈ నెల 7వ తేదీన వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ పి.అనిల్‌కుమార్ రెడ్డి మంగళవారం తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు ఆ రోజు ఉదయం 9గంటలకు పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎస్‌ఐ కోరారు.

గర్భిణి మృతిపై బంధువుల ఆందోళన



వినుకొండ(నూజెండ్ల): వైద్యం అందక గర్భిణీ మృతిచెందిందని పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాల వద్ద మృతురాలి బంధువులు ఆందోళన చేపట్టారు. సేకరించిన వివరాల ప్రకారం... ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన కె.అనూష (25) ఐదు నెలల గర్భిణి. వినుకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స కోసం వెళ్లగా ప్రాథమిక చికిత్స అనంతరం సదరు మహిళకు రక్తం శాతం తక్కువగా ఉందని, మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించాలని వైద్యులు సూచించారు. కుటుంబసభ్యులు ఆమెను గుంటూరుకు తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతిచెందింది. దీంతో మృతదేహాన్ని ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి వైద్యుల నిర్లక్ష్యంతో మృతిచెందిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి నిర్వాహకులు, ఆందోళన కారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

మహనీయుల బాటలో నడవాలి

- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- అల్లూరి, రోశయ్య, వంగవీటి రంగాలకు ఘననివాళి



మహా నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహా నాయకుల జయంతి వేడుకలను నిర్వహించారు. మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, వంగవీటి మోహన రంగా, అల్లూరి సీతారామరాజుల జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకులను నిత్యం స్మరించుకుంటూ, వారి బాటలో నడవాలన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, కాంట్రకుంట శ్రీనివాసరావు, జూలకంటి శ్రీనివాసరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు కందులూరి శివయ్య, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, ముడేల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు ఉన్నం శ్రీను,కుందుర్తి గురవాచారి, కొలాఠు నరసింహారావు, ఎండీ అలీం, షేక్ జానీబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాషువా, పతంగి అమర్ పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి వంగవీటి..

పిడుగురాళ్ల: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా అని కాపు, బీసీ నాయకులు తెలిపారు. పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ సెంటర్‌లో నూతి నారాయణ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 76వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మందికి అన్నదానం చేశారు. నూతి నారాయణరావు, కొలాఠు నరసింహారావు,మహేష్, మల్లెంశెట్టి లక్ష్మణరావు, రామిశెట్టి మధు, ఆకుల నాంచారయ్య, మల్లేశ్వరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



దాచేపల్లిలో అల్లూరి, రంగా, రోశయ్య చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలి

దాచేపల్లి: మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు, వంగవీటి రంగా, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాలను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బమ్మ సాంబయ్య మాట్లాడుతూ... సమసమాజ స్థాపన కోసం మహనీయులు పని చేసి ప్రాణాలను సైతం కోల్పోయారని, మహనీయులు చూపిన అడుగుజాడల్లో నడవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాచర్ల: స్వామి వివేకానంద, పింగళి వెంకయ్యల వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలను రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, మాచర్ల రూరల్ సీఐ షేక్ షమీముల్లా మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్య్ర సమరయోధులు పింగళి వెంకయ్య సేవలు, అల్లూరి సీతారామరాజు పోరాటాన్ని మరచిపోలేమన్నారు. స్వామి వివేకానంద, పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు నివాళులర్పించారు. అదేవిధంగా స్వామి వివేకానంద ప్రవచనాలతో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడన్నారు. ఇటువంటివారిని నిత్యం స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో ఉన్న తమిళనాడు మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటస్ఫూర్తి యువతకు ఆదర్శం

రెంటచింతల: దేశ స్వాతంత్య్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అర్చకుడు ఓరుగంటి మారుతీ శర్మ అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు 126 జయంతిని పురస్కరించుకుని స్థానిక వేంకటేశ్వరస్వామి మాణ్యం కాలనీలో నున్న ఎంపీయూపీ పాఠశాలలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఎంబీ చిన్నమ్మ, నాగేశ్వర రావు నాయక్ పాల్గొన్నారు.

దళిత బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మాచర్ల: పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ దళిత బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దళిత సంఘం నాయకులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గురజాల అప్పారావు, కుక్కమూడి ప్రసాద్, మాచవరపు నాగేశ్వరరావు, ఆదిరాల ఆదాం, కె జ్యోతి, దేరంగుల రమణ, కొరదల సాంబశివరావు తదితరులున్నారు.

ఉద్యోగాల కోసం ఆందోళన



దాచేపల్లి: మండలంలోని పెదగార్లపాడు చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రధానగేట్ వద్ద మంగళవారం ఆందోళన చేశారు. భూములు కోల్పోయిన తమకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెదగార్లపాడుకు చెందిన బాధిత రైతులు గేటు ముందు బైఠాయించారు. యజమాన్యం తక్షణమే తమకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, రైతులకు ఇచ్చిన హామీని యజమాన్యం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారుల వద్దకు ఫ్యాక్టరీ ప్రతినిధులు వచ్చి చర్చలు జరిపారు. ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఫ్యాక్టరీ గేట్ వద్ద ఆందోళనకారులు వంట చేసి నిరసన తెలిపారు.

పింగళి వెంకయ్య స్ఫూర్తిప్రదాత



మాచర్ల: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య నేటి తరానికి స్ఫూర్తిదాత అని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చక్రధర్ డిగ్రీ కలాశాలలో జరిగిన పింగళి వెంకయ్య వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్నాడు లయన్స్ క్లబ్ సభ్యులు విడేల శ్రీనివాసరావు, మద్ది హరి, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, ఆర్‌టీసీ వెంకటరెడ్డి, కొత్తపల్లి కోటిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నామేపల్లి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం.. లబ్ధిదారులకు వరం

మాచర్ల రూరల్: అర్హత ఉండి సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందక.. నవరత్నాల పథకాలు పొందలేని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం వరమని మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి అన్నారు. సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరించి వెనువెంటనే వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించే మహోత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తపల్లి 120 మందికి వివిధ పథకాలు పొందేందుకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కంభంపాడులో 81 మందికి పత్రాలు తహసీల్దార్ షేక్ మహమ్మద్‌హుస్సేన్ చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేకాధికారి గబ్రూనాయక్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఉద్యానవన శాఖాధికారి ఎస్ సురేష్, డీటీ వాణి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ డి.కొండలు, వీఆర్‌ఓ కాశి, పంచాయతీ సెక్రెటరీ ఐ.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, నాయకులు పాల్గొన్నారు.

గుండ్లపాడు, బోదిలవీడులలో...

వెల్దుర్తి: సాంకేతిక కారణాలతో పథకాలు రాని అర్హులు జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ చింతా శివరామయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లపాడు, బోదిలవీడు గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి, వారికి సంక్షేమ పథకాలు అందేలా సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. గుండ్లపాడులో కుల ధ్రువీకరణ పత్రాలు 35, ఆదాయం 35, ఆధార్‌కు మొబైల్ లింకు 5, హౌస్ హోల్డింగ్ స్ప్లిట్ 2, కౌలురైతు కార్డులు 10, రైస్ కార్డులు యాడింగ్ 2, 1బి సర్టిఫికెట్లు 5, అడంగల్ 5 కార్డులను అందించటం జరిగిందన్నారు. బోదిలవీడులో కుల ధ్రువీకరణ పత్రాలు 26, ఆదాయం 29, సీసీఆర్ కార్డు 9, హౌస్ హోల్డింగ్ స్ప్లిట్ 1, కౌలురైతు కార్డులు 9, కొత్త రైస్ కార్డులు 2, యాడింగ్ 4, మ్యుటేషన్ 1 కార్డులను అందించటం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ తోట నారాయణ, పంగులూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ మేదరమెట్ల పార్వతమ్మ, మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, ఉప సర్పంచ్ నంబూరి కృష్ణమూర్తి, సొసైటీ మాజీ అధ్యక్షుడు గాలి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ప్రసాద్, డీటీ రాజశేఖర్ నాయక్, వీఆర్‌ఓలు వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో మహిళకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి



మాచర్లలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న చైర్మన్ తురకా కిషోర్, నాయకులు

గంగిరెడ్డిపాలెం, కొత్తగణేశునిపాడు గ్రామాల్లో...

మాచవరం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జడ్పీటీసీ జె.శివాయాదవ్ అన్నారు. మండలంలోని గంగిరెడ్డిపాలెం, కొత్తగణేశునిపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మీరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులకు మేలు..

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పేదవానిని ఆదుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ అన్నారు. మంగళవారం నెహ్రూనగర్‌లో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఇప్పటికే 98శాతం పథకాలు అందించినా, ఇంకా ఎవరైనా అర్హత ఉండి పథకాలకు దూరం కాకూడదని ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 9 స్టాల్స్‌లో మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ ఈవీ రమణబాబు, కౌన్సిలర్లు ఎంఆర్‌ఎఫ్ రామాంజనేయరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, నాగుల్‌మీరా, కో–ఆప్షన్ సభ్యులు అల్లి జీవన్‌లు 25 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఆర్‌ఓ, మెప్మా ప్రాజెక్టు అధికారి సుబ్బారావు, సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు కొండసాని మంగిరెడ్డి, హైట్ వీరారెడ్డి తదితరులున్నారు.

అర్హుల ఇళ్లవద్దకే ధ్రువీకరణ పత్రాలు

గురజాల: అర్హుల ఇంటి వద్దకే అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందుతున్నట్లు రెవెన్యూ డివిజన్ అధికారి కె.అద్దెయ్య అన్నారు. మండల పరిధిలోని దైద గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ప్రజలకు అత్యవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎవరి సిఫార్సులు లేకుండా ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. తహసీల్దార్ మీసాల దానియేలు, సెక్రటరీ, డివిజనల్ సర్వేయర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

మాచవరం: ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లవోలు గ్రామంలో మంగలవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లవోలు గ్రామానిక చెందిన యాదగిరి మాధవరావు (38) నరసరావుపేటలో అగ్నిమాపక కేంద్రంలో హోం గార్డుగా పని చేస్తున్నాడు. ఉద్యోగ నిమిత్తం కొండమోడు జగ్జీవన్‌రామ్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. తన తల్లికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి పది రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో నీళ్ల కోసం సమీపంలోని బావి వద్దకు వెళ్లాడు. నీళ్లు తోడే సమయంలో తాడు తెగిపోయింది. తాడును పట్టుకునే ప్రయత్నంలో అదుపుతప్పి బావిలో పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. స్థానికుల సహాయంతో బయటకు తీశారు. అప్పటికే మాధవరావు మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్‌ఐ కోటయ్య పరిశీలించారు. మృతుని భార్య లక్ష్మీప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



మాధవరావు మృతదేహం

పేద ప్రజల కోసం ప్రాణాలు వదిలిన ధీరుడు వంగవీటి

నరసరావుపేట: కుల, మత, వర్గ వైషమ్యాలకు అతీతంగా నిలబడి, పేద ప్రజల కోసం ప్రాణాన్ని సైతం లెక్కచెయ్యక చావుకు ఎదురెళ్లి పోరాడిన మహానేత, స్వర్గీయ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. మంగళవారం రంగా 76వ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గుంటూరు రోడ్డులోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ రమేష్, జిల్లా కార్యదర్శి కందుల ఎజ్రా, మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి బాబ్జి పాల్గొన్నారు.

చిలకలూరిపేట: నిరుపేదల హక్కుల సాధన కోసం జీవితం అంకితం చేసిన వంగవీటి మోహనరంగా పేదల ఆత్మబంధువని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. రంగా జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తలహాఖాన్, నాయకులు వడితే కోట్యానాయక్ పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం.. అల్లూరి సేవా స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

నరసరావుపేట రూరల్: అల్లూరి సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1920 నుంచి 1924 మధ్యకాలంలో పేదల కోసం బ్రిటీష్ వారితో అల్లూరి చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. విద్యార్థులు దేశభక్తి, సేవాభావాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర రెడ్డి, రోటరీ ప్రతినిధులు జమ్ముల రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయినీ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసరావుపేటరూరల్: ఎస్ఆర్‌కేటి కాలనీలోని మండల పరిషత్ పరిషత్ పాఠశాలలో అల్లూరి సీతారామ రాజు జయంతిని నిర్వహించారు. అల్లూరి చిత్రపటాని కి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.గురులింగం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ, ధైర్య సాహసాలు, పోరాటాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు కె.సుధాకర్, యస్‌వీ సుబ్బారావు, ఫాతిమారాణి, ఎం.అపర్ణలు పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, రోటరీ క్లబ్ ప్రతినిధులు

రైతులకు న్యాయం చేస్తాం

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్
- పేరేచర్ల- కొండమోడు రోడ్డు విస్తరణ రైతులతో సమావేశం

సత్తెనపల్లి: రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న సత్తెనపల్లి మండలం ధూళ్ళిపాళ్ల, కంకణాలపల్లి, సత్తెనపల్లి రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మొత్తం మూడు గ్రామాలకు సంబంధించి 113 మంది రైతులు భూములు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి, తహసీల్దార్ ఎస్. సురేష్ పాల్గొన్నారు.

నేడు రహదారి విస్తరణ రైతులతో జేసీ సమావేశం

సత్తెనపల్లి: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న సత్తెనపల్లి మండలానికి చెందిన రైతులతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ బుధవారం ఉదయం సమావేశం కానున్నారు. రహదారి విస్తరణకు సంబంధించి భూములు కోల్పోతున్న రైతుల పరిహారానికి సంబంధించి వారితో చర్చించనున్నారు.

గృహాలు, ఖాళీ స్థలాల సర్వే

వినుకొండటౌన్: పట్టణంలోని గృహాలు, ఖాళీ స్థలాలను సర్వే చేసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెబ్‌ల్యాండ్ డేటా బేస్ తయారు చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీ టీంలు ఇళ్ల వద్దకు వచ్చిన సమయంలో మీ గృహం, ఖాళీ స్థలాలకు సంబంధించి డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను అందజేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సహకరించాలని సూచించారు.

ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ

బొల్లాపల్లి: జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా కంది పంట సాగుకు రైతులకు ఉచితంగా కందులు అందజేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఎ. అంకారావు మంగళవారం తెలిపారు. రావులాపురం సచివాలయ పరిధిలో ఎంపీపీ బత్తిరాములు చేతుల మీదుగా రైతులకు కంది విత్త నాలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అదనపు ఆదాయం సమకూరేందుకు అంతర పంట, గనేలా మీద పంట కంది సాగు చేసుకునేందుకు కంది విత్తనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలానికి 600 ఎకరాల్లో 24 క్వింటాళ్ల కందులు వచ్చాయని, వీటిని ఆయా సచివాలయాల పరిధిలో అర్హత కలిగిన ప్రతి రైతుకు అందజేస్తామని తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకంలో ఉచిత వైద్యసేవలు

బొల్లాపల్లి: కంటి వెలుగు పథకంలో భాగంగా మండలంలోని రావులాపురం జెడ్పీ హైస్కూల్‌లో వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు ఉచితంగా మంగళవారం నిర్వహించారు. రావులాపురం సచివాలయ పరిధిలో గార్లదిన్నె, మన్నేపల్లితండా, బోడిపాలెంతండా తదితర ప్రాంతాల నుంచి సుమారు 180 మంది ఉచితంగా వైద్యసేవలు అందజేసినట్లు ఆప్తాలమిక్ అధికారి టి. నరసింహారావు తెలిపారు. ఉచిత వైద్యసేవలతో పాటు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళజోళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. వై. ఆంజనేయులు, జీవీ లక్ష్మీనారాయణ, ఆప్తాలమిక్ వైద్యు లు, వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, ఎ.ఎన్.ఎం., ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



నరసరావుపేట రూరల్: ములకలూరు గ్రామానికి చెందిన ఎస్‌కె బీబీ గుండె సంబంధిత వ్యాధితో గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గ్రామానికి చెందిన వలంటీర్ ఇర్ఫాన్ మంగళవారం గుంటూరు వెళ్లి బీబీకి పెన్షన్ అందజేశాడు. వలంటీర్ సేవాస్ఫూర్తిని బీబీతో పాటు ఆమె బంధువులు అభినందించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ కారణంగానే ఆసుపత్రిలో ఉన్న తనకు పింఛన్ అందిందని బీబీ సంతోషం వ్యక్తం చేసింది.